# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ శనివారం 10 జనవరి 2026

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:03 సంచిక: 140

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




2లో

**సంస్కృతి,సంప్రదాయాలను కాపాడుకోవాలి**

# వివాదాలు కాదు.. పరిష్కారాలు ముఖ్యం

ఉమ్మడి రాష్ట్రంలోప్రాజెక్టులకు అడ్డంపడకండి

జలవివాదాలతో రాజకీయ ప్రయోజనం కోరుకోం

మన సమస్యలను మనమే కలిసి పరిష్కరించుకుందాం

ఎపి సిఎం చంద్రబాబుకు తెలంగాణ సిఎం రేవంత్ సూచన

కృష్ణా జలాలపై ఏపీతో చర్చలకే ప్రాధాన్యం

రంగారెడ్డి జిల్లా రావిర్యాలలో సుజెన్ మెడికేర్ ప్రారంభోత్సవం

తెలంగాణ 10 అడుగులు ముందుకు వేస్తుందని సీఎం హామీ ఇచ్చారు. ఈ మేరకు కృష్ణా నది జల వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నీళ్ల వివాదం ముసుగులో రాజకీయ లబ్ధి పొందాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి లేదని, రాజకీయాలకు అతీతంగా సమస్యల పరిష్కారం కోసం అందరూ సహకరించాలని పార్టీలను విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.



2లో

**గ్లోబల్ డెస్టినేషన్‌గా తెలంగాణ 2047 లక్ష్యంగా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమి క్యూర్-ఫ్యూర్-రేర్‌తో డెవలప్‌మెంట్ మోడల్ గ్లోబల్ ఫ్యూచర్ సిటీగా హైదరాబాద్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



## తెలంగాణ నీటివాటాలను వదులుకోబోం

కొత్తగూడెం కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాలో చుక్క నీటినీ వదులుకోబోమని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టంచేశారు. రాష్ట్ర నీటి హక్కుల కోసం పోరాడుతూనే.. కృష్ణా-గోదావరి నదులపై చేపట్టిన ప్రాజెక్టులను పూర్తిచేసేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నామని చెప్పారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గండుగులపల్లిలో సీతారామ ఎత్తిపోతల పథకం నాలుగో పంప్‌హౌస్ వద్ద అధికారులతో శుక్రవారం ఉత్తమ్ సమీక్ష నిర్వహించారు. సూర్యాపేట జిల్లా కోదాడలోనూ ఆయన మాట్లాడారు. కృష్ణా జలాల వాటా విషయంలో భారాస హయాంలో ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. రాబోయే ఆరు నెలల్లో ప్రాజెక్టులకు అవసరమైన భూములను సేకరించాలని అధికారులను ఆదేశించారు. గోదావరిపై తుమ్మిడిహెట్టి వద్ద రూ.38 వేల కోట్లతో చేపట్టిన ప్రాజెక్టు పూర్తయితే గ్రావిటీ కెనాల్ ద్వారా 16 లక్షల ఎకరాలకు సాగునీరందేదని చెప్పారు. భారాస ప్రభుత్వం డిజైన్ మార్చి మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మిస్తే అది కూలిపోయిందని విమర్శించారు. రూ.లక్ష కోట్లకుపైగా వెచ్చించి నిర్మించిన కాళేశ్వరం.. కమీషన్ల కక్కుర్తితో కూలిపోయిందని ధ్వజమెత్తారు. రాబోయే మూడేళ్లలో కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి ఎన్నికలకు వెళ్తామన్నారు. ఏపీ ప్రభుత్వం చేపడుతున్న పోలవరం-నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకిస్తోందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు డీపీఆర్ అనుమతించలేదని డిసెంబరు 4న కేంద్రమే లేఖ రాసిందన్నారు. ఈ విషయంలో ప్రతిపక్షలు విషప్రచారం చేస్తున్నాయని చెప్పారు. తెలంగాణకు నష్టం కలిగించే ప్రాజెక్టుల విషయంలో సుప్రీంకోర్టులో పక్కాగా వాదనలు వినిపించి వాటిని ఆపేలా చూస్తామన్నారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. జూన్ నాటికి సీతారామ ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరందిస్తామని తెలిపారు.

**రైతుల అభ్యున్నతి కోసం పథకాలు...**

వ్యవసాయ రంగం ద్వారా 2047 నాటికి 400 బిలియన్ డాలర్ల ఆదాయం సాధించటమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల అన్నారు. అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం 'వ్యవసాయ యాంత్రీకరణ', 'ప్రకృతి వ్యవసాయం' పథకాలను మంత్రి ఉత్తమ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. చిన్న, సన్నకారు రైతుల అభ్యున్నతి కోసం వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని ప్రవేశపెట్టామన్నారు. సుమారు 1.31 లక్షల మంది రైతులకు రూ.101 కోట్లతో పరికరాలు అందించనున్నట్లు వివరించారు. పెండింగ్‌లో ఉన్న బోనస్ సొమ్మును త్వరలోనే రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ఉత్తమ్ తెలిపారు.



## ఫుల్ రష్

2లో

**మొదలైన సంక్రాంతి ప్రయాణాలు**

ఊరిబాట పట్టిన పట్టణ ప్రజలు బస్టాండ్లు, రైల్వేస్టేషన్ల వద్ద రద్దీ

విజయవాడ రహదారిలో బారులు తీరిన వాహనాలు



2లో

## రచ్చకెక్కిన బెంగాల్ రాజకీయం

ఇడి చర్యలపై మమతా నిరసన ప్రదర్శన

మమతా బెనర్జీ తీరుపై మండిపడ్డ బిజెపి

విచారణకు అడ్డుపడడంపై సుప్రీంలో ఇడి పిటిషన్



## ఉర్దూ వర్సిటీ భూముల జోలికి రావద్దు

**కాంగ్రెస్ ప్రభుత్వానికి కెటిఆర్ హెచ్చరిక**

హైదరాబాద్: మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ భూములపై రేవంత్ సర్కార్ కుట్రల నేపథ్యంలో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండి పడ్డారు. దేశంలో మైనార్టీల సంరక్షకుడినని చెప్పు కునే రాహుల్ గాంధీ.. ఉర్దూ యూనివర్సిటీ భూములను అన్యాక్రాంతం చేయడమే కాపాడటమా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని నందినగర్ నివాసంలో కేటీఆర్‌తో మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ విద్యార్థులు సమావేశమ య్యారు. యూనివర్సిటీకి చెందిన 50 ఎకరాల భూమిపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలపై చర్చించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి వచ్చి చదువుకుంటున్న మైనార్టీ విద్యార్థుల యూనివర్సిటీని నిర్వీర్యం చేయడమే మీ సంరక్షణనా అని ప్రశ్నించారు. దీనిపై సమాధానం చెప్పాలని రాహుల్ గాంధీని డిమాండ్ చేశారు. మీరు చెబుతున్న మొహబ్బత్ కి దుకాణం ఇదేనా అని ప్రశ్నించారు. విద్యార్థులను వారి భూములను తీసుకొని రోడ్డుమీద వేయడమేనా? అని నిలదీశారు. సెంట్రల్ యూనివర్సిటీలో ఉన్న సమస్యలపై రాహుల్ గాంధీ మాట్లా డాలి కానీ వారి భూములు గుంజుకుం టున్న తమ ప్రభుత్వంపై స్పందిం చకపోవడం దారుణమని కేటీఆర్ విమర్శించారు. యూనివర్సిటీలో ఉన్న భూములు ఖాళీగా ఉన్నవి కావు భవిష్యత్తు విస్తరణ కోసం ఇప్పటికే ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. సెంట్రల్

- మిగతా 2వ పేజీలో



2లో

## సైబర్ నేరగాళ్ల బాధితులకు అండ

సైబర్ మిత్ర పేరుతో ప్రత్యేక విభాగం ఏర్పాటు

బాధితులు 1930కు ఫోన్ చేయాలన్న కమిషనర్ సజ్జన్నార్





2లో

## కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం

## రేవంత్ రెడ్డి ప్రోద్బలంతోనే కవిత కొత్త పార్టీ.

- నిజామాబాద్ ను "ఇందూరు"గా పేరు మార్పు ఖాయం.
- బల్దియాపై బీజేపీ జెండా ఎగురవేయడమే లక్ష్యం.
- జీ రామ్ జీ' చట్టంతో పేదలకు కొండంత అండ.
- నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ వెల్లడి.

**వేగుచుక్క న్యూస్:నిజామాబాద్**

పేరును చారిత్రక ఇందూరుగా మార్చడం ఖాయమని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నిజాం కాలానికి ముందు మన నగరం పేరు ఇందూరు అని ఆ పేరు మార్పుతోనే జిల్లాకు పట్టిన దరిద్రం వదులుతుందని వ్యాఖ్యానించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేస్తామని బల్దియా తొలి సమావేశంలోనే పేరు మార్పు తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపుతామని ధీమా వ్యక్తం చేశారు. నిజామాబాద్ నగరం అభివృద్ధి చెందకపోవడానికి, నిజాంసాగర్ ఎండిపోవడానికి, నిజాం షుగర్స్ మూతపడటానికి ఆ పేరులోని

- మిగతా 2వ పేజీలో

# క్రీడా రంగంలో జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేయాలి





**కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపు.**

**అర్బన్ ఎమ్మెల్యేతో కలిసి సీఎం కప్ టార్చ్ రిలే ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్.**

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్:**

క్రీడా రంగంలో నిజామాబాద్ జిల్లా ఖ్యాతిని మరింతగా ఇనుమడింపజేయాలని జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్-2026 సెకండ్ ఎడిషన్ క్రీడా పోటీలను పురస్కరించుకుని శుక్రవారం నిజామాబాద్ నగరంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణతో కలిసి జెండా ఊపి టార్చ్ రిలే ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. పాలిటెక్నిక్ మైదానం నుండి ప్రారంభమైన టార్చ్ రిలే ర్యాలీ, ప్రధాన మార్గాల మీదుగా పాత కలెక్టరేట్ గ్రౌండ్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిజామాబాద్ జిల్లా నుండి నిఖత్ జరీన్, యెండల సౌందర్య, గూగులోత్ సౌమ్య, హుస్సాముద్దీన్ వంటి అనేక మంది అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు ప్రాతినిధ్యం వహిస్తుండడం ఎంతో గొప్ప విషయం అన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థిని, విద్యార్థులు, గ్రామీణ ప్రాంత క్రీడాకారులు తమ ప్రతిభను మెరుగుపర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. క్రీడల్లో ధనిక, పేద అనే తారతమ్యం ఉండదని, ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు ప్రతిభనే కొలమానం అని క్రీడాకారులకు మార్గనిర్దేశం చేశారు. అతి సామాన్య కుటుంబం నుండి వచ్చిన క్రికెటర్ మహ్మద్ సిరాజ్ జీవితమే ఇందుకు చక్కటి నిదర్శనమని కలెక్టర్ ఉదహరించారు. క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిస్తే బంగారు భవిష్యత్తు సొంతం అవుతుందన్నారు. సీ.ఎం కప్ క్రీడా పోటీలలో అన్ని అంశాలలో జిల్లాకు చెందిన క్రీడాకారులు అద్భుత ప్రదర్శన ఇచ్చి, నిజామాబాద్ ప్రతిష్టను ఇనుమడింపజేయాలని పిలుపునిచ్చారు. తాను కూడా స్విమ్మింగ్ క్రీడాకారిణి అని, ఫ్రీ స్టైల్, రిలే, బట్టర్ ఫ్లై తదితర విభాగాలలో అనేక పోటీలలో పాల్గొన్నానని కలెక్టర్ క్రీడల పట్ల తనకు గల ఆసక్తి గురించి తెలియజేశారు. చక్కటి దేహదారుఢ్యానికి, ఆరోగ్యానికి క్రీడలు ఎంతగానో ఉపకరిస్తాయని గుర్తు చేశారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే మెదడు చురుకుగా మారి చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపగలుగుతారని, అన్ని రంగాలలో చక్కగా పని చేయవచ్చని సూచించారు. క్రీడల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం తరపున పూర్తి స్థాయిలో తోడ్పాటును అందిస్తామని అన్నారు.

**అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ గుప్తా మాట్లాడుతూ,** విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, దురలవాట్ల బారిన పడకుండా ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, ఇందుకు క్రీడలను వేదికగా మల్చుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అభివృద్ధి అధికారి పవన్ కుమార్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య, క్రీడా సంఘాల ప్రతినిధులు, కోచ్ లు, క్రీడాకారులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంస్కృతి,సంప్రదాయాలను కాపాడుకోవాలి

విశాఖపట్నం: భారతీయ సంస్కృతిని కాపాడుకోవాలని.. భారతీయ వంటలు అందరూ తినాలని దేశ ప్రజలకు మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. మన పండగల విశిష్టతను చాటాలన్నారు. సంక్రాంతి పండగ అంటే తనకు చాలా ఇష్టమన్నారు. విశాఖపట్నంపై తనకు ఎంతో ప్రేమ ఉందని చెప్పారు. శుక్రవారం విశాఖపట్నంలో జరిగిన సంక్రాంతి ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. తాను ఆంధ్రా యూనివర్సిటీ పూర్వ విద్యార్థినని గుర్తు చేసుకున్నారు. ఇక్కడ జరుగుతున్న సంక్రాంతి సంబరాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని చెప్పారు. తెలుగు రైతుల పండగ సంక్రాంతి.. తెలుగు వారి లోగిళ్లలో ఇది పెద్ద పండగని వెంకయ్యనాయుడు అభివర్ణించారు. ఫల సాయాన్ని అందించే వ్యవసాయాన్ని ఎప్పుడూ మర్చిపోకూడదని ప్రజలకు ఆయన హితవు పలికారు. అలాగే జన్మనిచ్చిన తల్లిదండ్రులను, విద్య నేర్పిన గురువులను, మాతృభాషను మర్చిపోకూడదని చెప్పారు. ప్రజలకు అర్థమయ్యే భాషలో పరిపాలన చేయాలంటూ ప్రభుత్వాలకు ఆయన సూచించారు. మన సంస్కృతి, సంప్రదాయాలను పిల్లలకు నేర్పించాలంటూ ఈ సందర్భంగా తల్లిదండ్రులకు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు కీలక సూచన చేశారు.విద్యార్థి దశలో ఎన్నో పోరాటాలు చేశానని.. జైలుకు సైతం వెళ్లానని చెప్పారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఆమె కారణంగానే తాను రాజకీయాల్లోకి వచ్చానని వివరించారు. స్వతంత్ర భారతదేశంలో ఆత్మ నిర్భర భారత్ కోసం అందరూ కృషి చేయాలని వెంకయ్యనాయుడు ఆకాంక్షించారు. ప్రపంచంలో నాలుగో వంతు జీడీపీ భారతదేశానిదేనని పేర్కొన్నారు. పశు సంపద ఎంత బాగుంటే జాతీయ సంపద కూడా అంత బాగుంటుందన్నారు. ఆత్మ నిర్భర భారత్ ముందు.. ఎవరు ఎన్ని సుంకాలు వేసినా ప్రభావం ఉండదని స్పష్టం చేశారు. అందుకే ఆత్మ నిర్భర భారత్ అని ప్రధాని నరేంద్ర మోదీ అంటున్నారని వివరించారు. తాను రైతు బిడ్డగా పుట్టానని.. అందుకే రైతులు అంటే తనకు చాలా అభిమానమన్నారు.

# సైబర్ నేరగాళ్ల బాధితులకు అండ

హైదరాబాద్: సైబర్ నేరాల బాధితులకు హైదరాబాద్ పోలీసులు ఎల్లప్పుడు అండగా ఉంటారని నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. శుక్రవారం నాడు హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ సీసీఎస్ కార్యాలయంలో సైబర్ మిత్ర పేరుతో రూపొందించిన ప్రత్యేక విభాగాన్ని సజ్జనార్ ప్రారంభించారు. అనంతరం సీపీ సజ్జనార్ మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లకు చిక్కిన బాధితులకు ఈ సెల్ ఎంతో సహాయంగా ఉంటుందన్నారు. దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్‌లో సైబర్ క్రైమ్‌పై హెల్ప్ డెస్క్ ఏర్పాటైందని వివరించారు. సైబర్ క్రైమ్‌ల్లో బాధితుల సంఖ్య పెరుగుతోందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. సైబర్ క్రైమ్‌కు గురైన వెంటనే 1930కి ఫోన్ చేయాలని బాధితులకు సూచించారు. సైబర్ దాడికి గురైతే మ్యూల్ ఖాతాలకు నగదు బదిలీ అయి.. విత్ డ్రా చేస్తారన్నారు. ఈ నేపథ్యంలో సైబర్ క్రైమ్‌కు గురైన వెంటనే గో÷-డలెన్ అవర్‌ను వినియోగించుకోవాలంటూ బాధితులకు ఆయన కీలక సూచన చేశారు. నేరం జరిగిన గంట లోపు ఫిర్యాదు చేస్తే నగదు ఫ్రీజ్ అవుతుందన్నారు. సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కి ఫోన్ చేసి.. ఫిర్యాదు చేస్తే సరిపోదన్నారు. అనంతరం స్థానిక పోలీసులకు సైతం ఫిర్యాదు చేయాల్సి ఉందని చెప్పారు. కానీ చాలా మందికి ఎక్కడ ఫిర్యాదు చేయాలో తెలియడం లేదన్నారు.

నూతన విధానం ద్వారా బాధితులు తమ ఫిర్యాదును పోస్ట్ ద్వారా లేదా పోలీస్ స్టేషన్లలో ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్స్ ద్వారా పంపవచ్చన్నారు. సైబర్ మిత్ర సెల్‌లోని పోలీసులు.. బాధితులకు ఫోన్ చేసి ఫిర్యాదు ఎలా రాయాలి? ఏయే సెక్షన్లు వర్తిస్తాయనే విషయాలపై అవగాహన కల్పిస్తారు. ఇంటి నుంచే ఎఫ్ఐఆర్ పొందే సౌకర్యాన్ని కల్పించడం ద్వారా 100 శాతం కేసుల నమోదును లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ట్రయిల్‌లో భాగంగా 86 మందికి ఫోన్ చేశామని.. వారి నుంచి మంచి స్పందన వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ సైబర్ నేరానికి గురికాకుండా జాగ్రత్తగా ఉండాలంటూ ప్రజలకు స్పష్టం చేశారు. సైబర్ నేరాలపై తరచూ ప్రజలకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారంటూ హైదరాబాద్ పోలీసులను నగర సీపీ సజ్జనార్ ప్రశంసించారు.

# వివాదాలు కాదు..పరిష్కారాలు ముఖ్యం

హైదరాబాద్: రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాలు ఉండకూడదనే కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా నీళ్ల సమస్యను పరిష్కరించు కోవాలని చెప్పారు. కోర్టుల్లో కాకుండా.. మన సమస్యలను మనమే పరిష్కరించుకుందామని విజ్ఞప్తి చేశారు. లో సీఎం రేవంత్ మాట్లాడుతూ నీళ్ల సమస్యపై స్పందించారు. జల వివాదం విషయంలో రాజకీయ ప్రయోజనం పొందాలని తమ ప్రభుత్వం ప్రయత్నించడం లేదని స్పష్టం చేశారు. పంచాయితీ కావాలా.. నీళ్లు కావాలా.. అని నన్ను అడిగితే తెలంగాణకు నీళ్లే కావాలని చెబుతా. వివాదాలు కావాలా.. పరిష్కారం కావాలా.. అని అడిగితే పరిష్కారం కావాలని చెబుతా. మన సమస్యలను మనమే సామరస్యంగా పరిష్కరించుకుందాం. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఈ వేదికగా ఓ విజ్ఞప్తి చేస్తున్నా. కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు పెట్టకండి. ఇలా అడ్డంకులతో కేంద్ర ప్రభుత్వం నిధులు రావడం లేదన్నారు. రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోంది. మేం వివాదాలు కోరుకోవడం లేదు. పరిష్కారం కోరుకుంటున్నాం అని అన్నారు. రాజకీయ ప్రయోజనాలు కాదు.. ప్రజల ప్రయోజనాలు కోసం ఆలోచిస్తున్నాం. తెలంగాణకు పోర్టు



కనెక్టివిటీ రావాలంటే పక్క రాష్ట్రం సహకారం ఉండాలి. రెండు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకుంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయి. ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు.. ఏ రాష్ట్రమైనా సరే మేం వివాదాలు కోరుకోవడం లేదు. ఈ విషయంలో ఏపీ సర్కారు ఒక్క అడుగు ముందుకు వేస్తే.. తెలంగాణ 10 అడుగులు ముందుకు వేస్తుందని సీఎం హామీ ఇచ్చారు. ఈ మేరకు కృష్ణా నది జల వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నీళ్ల వివాదం ముసుగులో రాజకీయ లబ్ది పొందాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి లేదని, రాజకీయాలకు అతీతంగా సమస్యల పరిష్కారం కోసం అందరూ సహకరించాలని పార్టీలను విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. మన సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుందామని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ వేదికగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేస్తూ.. కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు పెట్టవద్దని కోరారు. అడ్డంకుల వల్ల కేంద్ర ప్రభుత్వ నిధులు రావడం లేదని, రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము వివాదం కోరుకోవడం లేదని.. పరిష్కారమే కోరుకుంటున్నామని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాలు కాదని.. ప్రజలు, రైతుల ప్రయోజనాల కోసమే ఆలోచిస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టీకరించారు. తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలంటే పక్క రాష్ట్రం సహకారం అవసరమన్నారు. కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రకాశ్ గౌడ్, మల్ రెడ్డి రంగారెడ్డి, కాలె యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ డెస్టినేషన్‌గా తెలంగాణ

హైదరాబాద్:హైదరాబాద్ నగరం నేడు ప్రపంచ స్థాయి నగరాలతో పోటీ పడుతోందంటే అది గత మూడు దశాబ్దాల నిరంతర శ్రమ ఫలితమేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. జర్మన్ టెక్నాలజీతో దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద ఐవీ ఫ్లూయిడ్స్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసిన సుజెన్ మెడికేర్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌లో భాగంగా ఇటువంటి తయారీ యూనిట్లు రావడం రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

# కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం

ఖమ్మం: పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారులను దీవించినట్లే.. పురపాలక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోరారు. పంచాయితీలు, పురపాలికలు బలపడాలంటే అధికార పార్టీ అభ్యర్థులు ఉండాలన్నారు. ఇల్లందు పట్టణంలో నూతన రహదారులు, కాలువల నిర్మాణాలకు శుక్రవారం మంత్రి పొంగులేటి శంకుస్థాపన చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. పట్టణంలోని సింగరేణి పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గంలోని నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటే గ్రామాలు, పట్టణాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో పర్యటించి, జీవో 76కు సంబంధించిన క్రమబద్ధీకరణ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్య, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన సంక్రాంతి ప్రయాణాలు

హైదరాబాద్:విద్యా సంస్థలకు శనివారం నుంచి సంక్రాంతి సెలవులు రావడంతో శుక్రవారం సాయంత్రం నుంచే హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ మొదలైంది. సంక్రాంతి పండగకు 3 రోజుల ముందే పయనమవుతుండటంతో జాతీయ రహదారిపై వాహనాల సందడి నెలకొంది. వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా జాతీయ రహదారిపై పోలీసులు పటిష్ఠ చర్యలు చేపట్టారు. హైవేపై వెళ్లే వాహనాలకు అంతరాయం కలగకుండా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో నారాయణపురం రోడ్డును పోలీసులు మూసివేశారు. పంతంగి టోల్‌ప్లాజా వద్ద మొత్తం 16 టోల్ బూత్‌లు ఉండగా వాహనాల రద్దీని దృష్టిలో పెట్టుకొని పదింటిని విజయవాడ మార్గంలోనే తెరిచారు. ఫాస్టాగ్ విధానం అమలులో ఉండటంతో వాహనాల రాకపోకలు సాఫీగా సాగుతున్నాయి. అదనపు టోల్ సిబ్బందిని నియమించారు. శని, ఆదివారాల్లో రద్దీ అధికంగా ఉండనుంది. సంక్రాంతి పండుగ సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు కిక్కిరిపోతున్నాయి. శనివారం నుంచి విద్యాసంస్థలకు సెలవులు, ఆఫీసులకు వీకెండ్ కావడంతో స్వగ్రామాలకు వెళ్లేందుకు హైదరాబాద్ నగర వాసులు పోటెత్తారు. పట్టణాల నుంచి సొంతూళ్లకు బయలుదేరిన ప్రయాణికులతో ఆర్టీసీ బస్టాండ్లు కళకళలాడుతున్నాయి. మరోవైపు సొంత వాహనాల్లోనూ ప్రజలు స్వగ్రామాలకు బయలుదేరుతున్నారు. దీంతో ప్రధాన రహదారులన్నీ వాహనాలమయంగా మారిపోయాయి. ÷ఎఖ్యంగా హైదరాబాద్ నుంచి తెలంగాణలోని వివిధ పల్లెలు, ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాలకు వెళ్లే వారితో రోడ్లన్నీ నిండిపోయాయి. హైదరాబాద్- విజయవాడ 65వ జాతీయ రహదారి అయితే మరింత రద్దీగా మారింది. పంతంగి టోల్ గేట్ వద్ద వాహనాల బారులు తీరాయి. దీంతో స్వగ్రామాలకు వెళ్లే వారికి ట్రాఫిక్ సమస్యగా మారిపోయింది. రద్దీ సమస్యను దృష్టిలో ఉంచుకుని ప్రయాణాలు చేయాలని సంబంధిత అధికారులు సూచిస్తున్నారు.

# రచ్చకెక్కిన బెంగాల్ రాజకీయం



కోల్‌కతా: ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ , దాని సహ వ్యవస్థాపకుడు ప్రతీక్ జైన్‌పై ఈడీ దాడుల వ్యవహారం రచ్చకెక్కింది. దీనిపై శుక్రవారం నాడు కేంద్రం, పశ్చిమబెంగాల్ ప్రభుత్వం మధ్య ఘర్షణ మరింత తీవ్రమైంది. అవినీతిలో కూరుకుపోయారంటూ తనపై బీజేపీ చేస్తున్న ఆరోపణలు, ఈడీ చర్యలపై ముఖ్యమంత్రి మమతాబెనర్జీ.. కోల్‌కతా రోడ్లపైకి వచ్చి భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. మరోవైపు ఈడీ సైతం కోల్‌కతా హైకోర్టు విచారణపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది.ప్యాక్‌పై ఈడీ దాడులకు సంబంధించి దాఖలైన పలు పిటిషన్లపై కోల్‌కతా హైకోర్టు జస్టిస్ సువ్ర ఘోష్ విచారణ చేపట్టినప్పటికీ భారీగా జనం హాజరుకావడంతో ఆయన కోర్టు రూమ్‌ను విడిచిపెట్టి వెళ్లిపోయారు. గత వారంరోజులుగా కోర్టుకు సెలవులు ఉండగా.. ఈ అంశంపై వచ్చే బుధవారం నాడు తిరిగి విచారణ చేపట్టనున్నారు. కోల్‌కతా హైకోర్టులో కేసు విచారణ వాయిదా పడటంతో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్‌ను ఈడీ శుక్రవారం నాడు ఆశ్రయించింది. తక్షణ విచారణ కోసం ధర్మాసనం ఏర్పాటు చేయాలని కోరింది. కాగా, హైకోర్టులో శుక్రవారం విచారణ సందర్భంగా ఈడీ తమ వాదన వినిపిస్తూ, ఐప్యాక్ కార్యాలయం, జైన్ నివాసంలో తాము సోదాలు నిర్వహిస్తుండగా అధికారులతో అడ్డగించడం ద్వారా ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించింది. దీనిపై జైన్, తృణమూల్ కాంగ్రెస్ కౌంటర్ పిటిషన్ దాఖలు చేసింది. తృణమూల్ కాంగ్రెస్ ఎన్నికల వ్యూహానికి సంబంధించిన డాక్యుమెంట్లను సీజ్ చేయాలని ఈడీ ప్రయత్నించిందని ఆ పిటిషన్‌లో ఆరోపించారు. ఒకవైపు కోర్టు విచారణ జరుగుతుండగా మరోవైపు ఈడీ దాడులకు నిరసనగా ముఖ్యమంత్రి మమతాబెనర్జీ జాదవ్‌పూర్ నుంచి హజ్రా క్రాసింగ్ వరకూ 5 కిలోమీటర్ల మేరకు పాదయాత్ర నిర్వహించారు. పెద్దఎత్తున కార్యకర్తలు, పార్టీ నేతలు ఇందులో పాల్గొన్నారు. ఏం చేసైనా సరే పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో గెలవాలని బీజేపీ ప్రయత్నాలు చేస్తోందని మమతా బెనర్జీ, తృణమూల్ నేతలు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అయితే ఈ ఆరోపణలను బీజేపీ తోసిపుచ్చింది. టీఎంసీ చీఫ్ అవినీతి ఊబిలో కూరుకుపోయారని, ఈడీ అధికారులను బెదిరిస్తున్నారని బీజేపీ సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్ ఆరోపించారు. మమతా చర్యల వెనుక అనేక అనుమానాలు ఉన్నాయని.. తనను, తమ పార్టీని చిక్కుల్లోకి నెట్టే కీలకమైన సమాచారాన్ని తొలగించేందుకు ఆమె ప్రయత్నిస్తున్నారని రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు.

# ఉర్దూ వర్సిటీ భూముల జోలికి రావద్దు



తగ్గించేలా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని మండిపడ్డారు. గతంలో ఇదే యూనివర్సిటీ ప్రజా అవసరాల కోసం హైదరాబాద్ నగరం కోసం 32 ఎకరాలు ఔటర్ రింగ్ రోడ్డు కోసం ఇచ్చారని, ఖాజాగూడ నుంచి నానక్ రామ్ గూడ కు లింక్ రోడ్డు కోసం ఏడెకరాల స్థలాన్ని యునివర్సిటీ భూమి ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఏనాడు కూడా హైదరాబాద్ నగర ప్రయోజనాల కోసం ప్రజాప్రయోజనాల కోసం అవసరమైనప్పుడు భూసేకరణను ఏనాడు వ్యతిరేకించలేదని చెప్పారు. గతంలో తెలంగాణలో జరిగిన ఉద్యమం వల్లనే హైదరాబాద్‌లో సెంట్రల్ యూనివర్సిటీ, ఉర్దూ యూనివర్సిటీ ఏర్పడిందని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ ఉద్యమాలు త్యాగాల ఆధారంగా ఏర్పడిన యూనివర్సిటీని రియల్ ఎస్టేట్ కోసం వాడటం దారుణమని మండిపడ్డారు. గతంలో మేము నిజాం కాలేజీలో హాస్టల్ లేదు అంటే ప్రభుత్వ నిధులతో హాస్టల్ కట్టించామని గుర్తుచేశారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యూనివర్సిటీకి అండగా ఉంటామని స్పష్టం చేశారు. కావలసిన విస్తరణ సౌకర్యాలకు నిధులు కూడా కేటాయించి అండగా నిలబడతామని భరోసానిచ్చారు.

# రేవంత్ రెడ్డి ప్రోద్బలంతోనే కవిత కొత్త పార్టీ.



అరిష్టమే కారణమని ఎంపీ విమర్శించారు. గతంలోనే పేరు మార్పు ప్రయత్నం జరిగిందని, ఈసారి అది పూర్తి చేస్తామన్నారు. తాను ఎంపీ అయిన తర్వాతే జిల్లాలో ఫ్లై ఓవర్ల నిర్మాణం సాధ్యమైందని, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నిద్రలో ఉండటం వల్లే అక్కడ పనులు సాగడం లేదని ఎద్దేవా చేశారు.కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ పెట్టబోతున్నారని, దానికి సీఎం రేవంత్ రెడ్డి ఫండింగ్ చేస్తున్నారని అర్వింద్ సంచలన ఆరోపణ చేశారు. కేసీఆర్ బాటలోనే రేవంత్ పయనిస్తున్నారని, కేంద్రంతో యుద్ధం అంటే తన వినాశనాన్ని తానే కొనితెచ్చుకోవడమేనని హెచ్చరించారు. అవినీతికి పాల్పడిన కేసీఆర్, కేటీఆర్ పై విచారణకు అనుమతులు ఉన్నా రేవంత్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కేంద్రం ఇచ్చే నిధులకు లెక్కలు చెప్పకుండా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉపాధి హామీలో సంస్కరణలు తెస్తూ కేంద్రం తెచ్చిన జీ-రామ్-జీ చట్టాన్ని స్వాగతించాల్సింది పోయి విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. దీని ద్వారా సాధారణ ప్రజలకు 120 రోజులు, గిరిజనులకు 150 రోజుల పని కల్పిస్తున్నామని తెలిపారు.

పని కల్పించని పక్షంలో నిరుద్యోగ భృతి కూడా ఇస్తామని, నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే నగదు జమ అవుతుందని వివరించారు. ఈ సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త, జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి, నాయకులు పోతన్కార్ లక్ష్మనారాయణ, నాగోళ్ల లక్ష్మనారాయణ, న్యాలం రాజు, పుట్ట వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

వేగుచుక్క

# టెట్ తప్పనిసరిపై "ఉపాధ్యాయుల ఆగ్రహం".

**సైన్స్ ఫేర్ లో నల్లబ్యాడ్జీలతో నిరసన.**
**సర్వీస్ లో ఉన్నవారికి మినహాయింపు ఇవ్వాలి.**
**ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్స్ నేత సిహెచ్ అనిల్ కుమార్.**



**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి:**

టెట్ తప్పనిసరిపై ఉపాధ్యాయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వీస్ లో ఉన్నవారికి మినహాయింపు ఇవ్వాలనీ ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్స్ నేత, టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోనీ రాష్ట్ర వ్యాప్త సైన్స్ ఫెయిర్ శిబిరంలో ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్స్ దేశవ్యాప్తంగా నిరసన పిలుపుమేరకు నల్ల బ్యాడ్జీల ప్రదర్శనతో నిరసన తెలపారు. ఈ సందర్భంగా ఆలిండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్స్ రాష్ట్ర బాధ్యులు సిహెచ్ అనిల్ కుమార్ మాట్లాడుతూ, సర్వీస్లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు 2010 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులందరూ అన్ని అర్హతలతోనే ఉపాధ్యాయులుగా నియమితులయ్యారు కావున 2010 ముందు నియమితులైన ఉపాధ్యాయులందరికీ మినహాయింపు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు ఈ టెట్ నిర్వహించడం వలన ఆర్థికంగా మానసికంగా ఉపాధ్యాయులు చాలా నష్టపోతున్నారు, కావున నూతన జాతీయ విద్యా విధానాన్ని సవరణ చేసి టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంగల వెంకట మాట్లాడుతూ,

దేశవ్యాప్తంగా చేస్తున్న ఉద్యమానికి సంపూర్ణ మద్దతును ప్రకటిస్తూ, జాతీయ నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుల బాబు మాట్లాడుతూ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమిక ఉపాధ్యాయుల కూడా ఓటు హక్కు కల్పించాలని అన్నారు. టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు లింగం మాట్లాడుతూ, జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు దేవుల మాట్లాడుతూ, మూసివేతను వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ నాయకులు నారాయణ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ నాయక్, పీఆర్టీయు జిల్లా అధ్యక్షులు అంబిర్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన అర్బన్ ఎమ్మెల్యే.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**





ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు, వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడి చికిత్స చేసుకున్న బాధితులకు సీఎం సహాయ నిధి ద్వారా 91 మందికి 23,07,000 రూపాయల విలువ గల చెక్కులు అందించడం జరిగిందన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి, అత్యవసర ఆరోగ్య అవసరాలకు సీఎం సహాయ నిధి పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భరోసా లభిస్తుందని అన్నారు. తన నియోజకవర్గంలో ఎవరైనా ఆర్థికంగా ఇబ్బంది పడుతూ వైద్యం పొందలేని పరిస్థితిలో ఉంటే, వారికి ఈ పథకం ద్వారా ఆదుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు అనేకమందికి సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేయించామని, అర్హులైన ప్రతిఒక్కరికీ సహాయం అందేలా ప్రయత్నిస్తామని ఆయన తెలిపారు. సీఎంఆర్ఎఫ్ దరఖాస్తుల విషయంలో ఎటువంటి జాప్యం లేకుండా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అప్లై చేసుకున్న ప్రతి లబ్ధిదారుని దరఖాస్తులను సెక్రటరేట్ కి పంపించడం జరుగుతుందని అన్నారు. బాధితులు అప్లై చేసుకున్న మొత్తంలో సగం వరకు ప్రభుత్వం చెల్లించేల చర్యలు తీసుకోవలని డిమాండ్ చేసారు. అదేవిదంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా నియోజకవర్గ ప్రజల కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మ నారాయణ, బీజేపీ నాయకులు న్యాలం రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా "నలంద"లో "సంక్రాంతి" సంబరాలు.











**వివిధ వేషధారణలతో అలరించిన విద్యార్థులు.**
**సంస్కృతి, సంప్రదాయాలను మరువొద్దు.**
**పాఠశాల యాజమాన్యం ప్రసాద్, సాగర్ పిలుపు.**

**వేగుచుక్క న్యూస్, ఆర్మూరు:**

పట్టణంలోని మామిడిపల్లిలో గల నలంద పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించగా, విద్యార్థులు గాలిపటాలను ఎగరేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. పలువురు విద్యార్థులు సంస్కృతి సంప్రదాయాలను చాటి చెపుతూ, హరిదాసు, ఎరుకల నాంచారి వేషాధారణలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల యజమాన్యం అయిన కరస్పాండెంట్ ప్రసాద్, ప్రిన్సిపాల్ సాగర్ మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను, మన సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు వివరించారు. సంక్రాంతి పండుగ భారతదేశంలో ముఖ్యమైన పండుగలలో ఒకటి అని, ఇది పంటల పండుగగా కూడా పిలువబడుతుందన్నారు. ఈ పండుగ వసంత ఋతువు ప్రారంభాన్ని



సూచిస్తుందనీ, భారతీయ సంస్కృతిలో వివిధ ఆచారాలు,

సంప్రదాయాలతో జరుపుకుంటారనీ వివరించారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు విద్యార్థులకు నైతిక విలువలు, సమాజంలో సహజీవనం, పరస్పర గౌరవం మరియు సాంస్కృతిక వారసత్వం తెలియజెప్పుతాని అన్నారు. ఈ విలువలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, సమాజంలో సుస్థిరత్వానికి దోహదం చేస్తాయనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి.

**- సిరికొండ సబ్ ఇన్స్పెక్టర్ జాడి రామకృష్ణ.**

**వేగుచుక్క న్యూస్, సిరికొండ:**







విద్యార్థి దశ నుండే రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని, రోడ్డు భద్రత నియమాలపై నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రాణాలకు ముప్పు తెచ్చుకోవద్దని సిరికొండ సబ్ ఇన్స్పెక్టర్ జాడి రామకృష్ణ తెలిపారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం సత్యశోధక్ పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి సబ్ ఇన్స్పెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ విద్యార్థులు వాహనాలు నడపరాదని, 18 సంవత్సరాల కన్నా చిన్నవారు వాహనాలు నడిపితే జువనైల్ హోం నకు పంపడమే కాకుండా, వారి తండ్రులకు మూడు సంవత్సరాల జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో ముఖ్యమని, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని వాహనాలు నడపాలని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, కారు ఇతర వాహనాలు నడుపునపుడు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని సూచించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ, మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపకూడదని, జాగ్రత్తగా వేగ నియంత్రణ పాటిస్తూ వాహనాలను నడుపాలన్నారు. ఈ సందర్భంగా స్కౌట్స్, గైడ్స్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాలపైన రూపొందించిన గోడ ప్రతులను

ఎస్ఐ ఆవిష్కరించారు. అనంతరం రోడ్డు భద్రతపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు సిరికొండ మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో వివిధ చోట్ల రోడ్డు భద్రత అవగాహన ఫ్లెక్సీ లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ లో "సీపీ టీం ఘన విజయం".

**3 ఓవర్లలలో మూడు వికెట్లు తీసిన సిపి సాయి చైతన్య.**
**43 పరుగుల తేడాతో ప్రెస్ క్లబ్ టీం పరాజయం.**



**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**



సిపి టీం వర్సెస్ ప్రెస్ క్లబ్ ఎలెవన్ జట్ల మధ్య జరిగిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ లో పోలీస్ కమిషనర్ ఎ లేవన్ టీం ఘనవిజయం సాధించింది. నగరంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో శుక్రవారం పోలీస్ టీం ప్రెస్ క్లబ్ టీంల మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు.

**ఎస్ఐ కిరణ్ పాల్ 96 పరుగులు (నాట్ అవుట్).**

మొదట టాస్ గెలిచి పోలీస్ టీం బ్యాటింగ్ ను ఎంచుకున్నారు. నిర్ణీత 12 ఓవర్ లలో పోలీస్ టీం మూడు వికెట్లు కోల్పోయి 133 పరుగులు చేశారు. పోలీస్ టీంలో బ్యాటింగ్ చేసిన ఎస్ఐ కిరణ్ పాల్ 96 పరుగు లు చేసి నాట్ అవుట్ గా నిలిచారు. అనంతరం బ్యాటింగ్ కు వచ్చిన నిజామాబాద్ ఏసిపి రాజా వెంకటరెడ్డి 25 పరుగులు చేశారు. బౌలింగ్లో ఒక వికెట్ తీశారు.

సెకండ్ బ్యాటింగ్ కు దిగిన ప్రెస్ క్లబ్ జట్టు నిర్ణీత 12 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 90 పరుగులు చేసింది. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య 3 ఓవర్లు వేసి ప్రతి ఓవర్ లో ఒక వికెట్ చొప్పున మూడు వికెట్లు తీశారు. అదనపు డీసీపీ బస్వా రెడ్డి ఒక ఓవర్ వేసి ఒక వికెట్ తీశారు. ప్రెస్ క్లబ్ జట్టులో శివ ఠాగూర్ అద్భుతమైన బ్యాటింగ్ ను ప్రదర్శించి 24 పరుగులు చేశారు. 43 పరుగుల తేడాతో పోలీస్ జట్టు ప్రెస్ క్లబ్బు జట్టుపై విజయం సాధించారు.

**బెస్ట్ బౌలర్ శ్యామ్ సుందర్.**

ఈ మ్యాచ్ లో బెస్ట్ బౌలర్ శ్యామ్ సుందర్ , ఉత్తమ బ్యాట్ మెన్ కిరణ్ పాల్ లకు సిపి సాయి చైతన్య, అదనపు కలెక్టర్ అంకిత్ లు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్ జి. బస్వారెడ్డి, నిజామాబాద్ ఏసిపి రాజా వెంకట్ రెడ్డి మరియు సిఐలు ఎస్సైలు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పంచరెడ్డి శ్రీకాంత్, కార్యదర్శి సుభాష్, జర్నలిస్టులు పాల్గొన్నారు.





# చీకటిలో శోభిత



పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్లలో శోభితా ధూళిపాళ ఒకరు. దక్షిణాది చిత్రాలతో పాటు బాలీవుడ్‌లోనూ వైవిధ్యమైన పాత్రలు పోషిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, నటనకు ప్రాధాన్యత ఉన్న కథలను ఎంచుకుంటూ ముందుకు సాగుతున్నారు. పెళ్లి తర్వాత వెండితెరపై కనిపించని శోభిత, పలు వెబ్ సిరీస్ లతో ఆకట్టుకున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో అలరించడానికి రెడీ అవుతున్నారు.

శోభితా ధూళిపాళ ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ సస్పెన్స్ థ్రిల్లర్ 'చీకటిలో'. ఇందులో ఈషా చావ్లా, విశ్వదేవ్ రాచకొండ, చైతన్య కృష్ణ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్నారు. ప్రముఖ నిర్మాత దగ్గుబాటి సురేష్ బాబు నిర్మాణ సారథ్యంలో సురేష ప్రొడక్షన్స్ బ్యానంలో ఈ చిత్రం రూపొందుతోంది. దీనికి తిమ్మరుసు ఫేమ్ శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహించారు. ఇన్నాళ్లూ సైలెంట్ గా షూటింగ్ కంప్లీట్ చేసిన మేకర్స్.. ఈ సినిమాని అధికారికంగా ప్రకటించి, ఫస్ట్ లుక్ లాంచ్ చేశారు. రిలీజ్ డేట్ ను కూడా ప్రకటించారు. చీకటిలో' అనేది అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీ కోసం రూపొందించిన వెబ్ మూవీ. "చీకట్లు కమ్ముకునే ముందే సంధ్య వచ్చేస్తుంది.. సిద్ధంగా ఉండండి" అంటూ రిలీజ్ చేసిన శోభిత ధూళిపాళ ఫస్ట్ లుక్ పోస్టర్ నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటోంది.

సమాజంలోని చీకటి కోణాలను వెలికితీసే క్రమంలో ఆమె ఎదుర్కొన్న సవాళ్లు ఏమిటి అనేది ఈ చిత్ర కథంశం అని తెలుస్తోంది. దీనికి శ్రీచరణ్ పాకాల సంగీతం సమకూర్చగా.. మల్లికార్జున్ సినిమాటోగ్రఫీ నిర్వహించారు. జనవరి 23వ తేదీ నుంచి ప్రైమ్ లో తెలుగుతో పాటు తమిళం, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కానుందని అధికారికంగా ప్రకటించారు. థ్రిల్లర్ సినిమాలను ఇష్టపడే ప్రేక్షకులకు ఈ మూవీ ఒక సరికొత్త అనుభూతిని పంచుతుందని చిత్ర బృందం చెబుతోంది. అక్కినేని కోడలిగా మారిన తర్వాత ఆమె నుంచి వస్తున్న మొదటి సినిమా 'చీకటిలో' కావడం విశేషం. ఫస్ట్ లుక్ పోస్టర్ పై చైతూ స్పందిస్తూ, చిత్ర బృందానికి తన బెస్ట్ విషెస్ అందజేశారు. ప్రైమ్ వీడియోలో రాబోతున్న ఈ సినిమాకి మంచి రెస్పాన్స్ అందుకోవాలని అభిమానులు కోరుకుంటున్నారు. మరోవైపు పా. రంజిత్ దర్శకత్వంలో శోభిత ఓ తమిళ చిత్రంలో నటిస్తున్నారు. ఇందులో ఆర్య విలన్ పాత్ర పోషిస్తున్నారు.

# ఫాంటసీ కామెడీ



ప్రముఖ నటి, నిర్మాత నిహారిక కొణిదెల2024లో విడుదలైన 'కమిటీ కుర్రోళ్లు' చిత్రంతో తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకుంది. ఆ సినిమాతో తెలుగు చిత్రపరిశ్రమలో సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్‌గా తన మార్క్‌ను క్రియేట్ చేసింది. ఆ సినిమా విజయం ఇచ్చిన ఉత్సాహంతో వెంటనే రెండో సినిమా ప్రకటన కూడా నిహారిక చేసింది. సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా ఉమేష్ కుమార్ బన్సాల్ తో కలిసి మానస శర్మ దర్శకత్వంలో నిహారిక ఈ సినిమా నిర్మిస్తోంది. ఈ సినిమాకు తాజాగా 'రాకాస' అనే టైటిల్ ను ఖరారు చేశారు.'మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ చిత్రాల్లో అద్భుతమైన నటనతో ఆకట్టుకున్న యంగ్ టాలెంటెడ్ హీరో సంగీత్ శోభన్ సోలో హీరోగా నటిస్తున్న తొలి సినిమా ఇదే. నిహారిక రూపొందించిన వెబ్ ప్రాజెక్ట్స్‌లో హీరో సంగీత్ శోభన్, డైరెక్టర్ మానస శర్మ భాగమయ్యారు. జీ5 బ్యానర్స్‌పై రూపొందుతోన్న 'రాకాస' చిత్రంతో మానస శర్మ ఫీచర్ ఫిల్మ్ డైరెక్టర్‌గా ఈ సందర్భంగా నిర్మాతలు నిహారిక కొణిదెల, ఉమేష్ కుమార్ బన్సాల్ మాట్లాడుతూ 'సంగీత్ శోభన్‌ను హీరోగా పరిచయం చేస్తూ మేం స్టార్ట్ చేసిన సినిమాకు 'రాకాస' అనే టైటిల్‌ను ఖరారు చేశాం. ఇదొక ఫాంటసీ కామెడీ మూవీ. ఒక సాంగ్, నాలుగు రోజుల టాకీ పార్ట్ చిత్రీకరణ మాత్రమే మిగిలి ఉంది. త్వరలోనే దాన్ని కంప్లీట్ చేస్తాం. అనుదీప్ దేవ్ సంగీత సారథ్యం వహిస్తోన్న ఈ చిత్రానికి రాజు ఎదురోలు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఒక సాంగ్, నాలుగు రోజుల టాకీ పార్ట్ చిత్రీకరణ మాత్రమే మిగిలి ఉంది.

# ప్రశంసల వర్షం





రాకింగ్ స్టార్ యశ్ కథనాయకుడిగా నటిస్తున్న 'టాక్సిక్ సినిమా టీజర్ ఇండస్ట్రీ లో ప్రకంపనలు సృష్టి స్తోంది. నిన్న యశ్ బర్త్‌డే సంద ర్భంగా విడుదలైన ఈ టీజర్, సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలుస్తూ సినిమా పై అంచనాలను అమాంతం పెంచేసింది. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం, టీజర్‌తోనే తన మేకింగ్ స్టైల్‌ను బలంగా పరిచయం చేశారు. ముఖ్యంగా ఒక మహిళా దర్శకురాలు ఇంతటి రా, రస్టిక్ యాక్షన్ కాన్సెప్ట్‌ను తెర కెక్కించడంపై సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో వివా దాస్పద దర్శకుడు రామ్ గోపాల్ వర్మ చేసిన వ్యాఖ్యలు మరింత వేడిని రాజేశాయి. 'టాక్సిక్ష టీజర్‌ను ప్రశంసిస్తూ తన ఎక్స్‌ఖాతాలో పోస్ట్ చేసిన వర్మ, దర్శకురాలు గీతూ మోహన్‌దాస్‌ను ఆకాశా నికెత్తేశారు. "ఇది మహిళా సాధి కారతకు నిలువెత్తు ఉదాహరణ" అని పేర్కొంటూ, ఇంత పవర్‌ఫుల్ విజువల్స్ సృష్టిం చడంలో ఆమె చాలా మంది మగ దర్శకుల కంటే ముందున్నారని అన్నారు. ఆమె విజన్‌కు తాను ఆశ్చర్యపోయానని వర్మ వ్యాఖ్యానించారు. టీజర్‌లో చూపిన విజువల్స్ విమర్శకుల ప్రశంసలు అందు కుంటున్నాయి. శ్మశానంలో అంత్యక్రియల సన్నివేశం, మాఫియా డాన్‌లు, లగ్జరీ కారులో యశ్ స్టైలిష్ ఎంట్రీ, ఆ వెంటనే జరిగే పేలుడు.. ఈ మొత్తం సీక్వెన్స్‌ను ఎంతో స్టైలిష్‌గా చిత్రీకరించారని మెచ్చుకుంటున్నారు. విధ్వంసాన్ని కూడా ఎంతో ఎలిగెన్స్‌తో చూపించడం గీతూ మేకింగ్ లోని ప్రత్యేకతగా అభివర్ణిస్తున్నారు. సోషల్ మీడి యాలో కూడా ఈ టీజర్‌పై భిన్న స్పందనలు వస్తున్నాయి. కొందరు గీతూ మోహన్‌దాస్ ఇండి యన్ సినిమాకు కొత్త ట్రెండ్ సెట్ చేస్తున్నారని ప్రశంసిస్తుండగా, గతంలో హింసను వ్యతి రేకించిన ఆమె ఇప్పుడు గ్లోరిఫైడ్ వయ లెన్స్‌తో సినిమా తీయడంపై కొందరు విమర్శలు చేస్తున్నారు. ఏదేమైనా ఈ చిత్రం ఇండస్ట్రీలో ఒక కొత్త బెంచ్ మార్క్‌ను సృష్టించడం ఖాయమనిపిస్తోంది. 2026 మార్చి 19న సినిమాను విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు.

# రూమర్లపై క్లారిటీ



ఇటీవల అవికా గోర్ సోషల్ మీడియాలో పెట్టిన ఒక చిన్న పోస్ట్ పెద్ద చర్చకు దారి తీసింది. 'కొత్త ప్రారంభం' అనే క్యాప్షన్‌తో ఆమె షేర్ చేసిన పోస్ట్‌ను చూసి, అవికా తల్లి కాబోతున్నారంటూ సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు మొదల య్యాయి. కొందరు అభి మానులు శుభాకాంక్షలు చెప్పడం మొదలుపెట్టగా, మరికొందరు ఇది ఒక హింట్ అని భావించారు. అయితే ఈ ప్రచారంపై తాజాగా అవికా స్పష్టమైన క్లారిటీ ఇచ్చారు.

తన గురించి వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని అవికా గోర్ ఖం డించారు. తాను తల్లి కాబోతున్నాన్నన్న ప్రచారం పూర్తిగా రూమర్స్ మాత్రమేనని చెప్పారు. అసత్యమైన విషయాలను ఎందుకు ఇంత వేగంగా షేర్ చేస్తున్నారో అర్థం కావడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న మాట లేదా పోస్ట్ చూసి అభిమానులు వెంటనే ఒక నిర్ణయానికి వచ్చే స్తున్నారని అన్నారు. ఇలాంటి వార్తలు తనను అసౌకర్యానికి గురిచేస్తున్నాయని కూడా తెలిపారు.

తెలుగు ప్రేక్షకులకు అవికా గోర్ గురించి ప్రత్యే కంగా పరిచయం అవసరం లేని పేరు. 'ఉయ్యాలా జంపాలా' సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన ఆమె, తొలి ప్రయత్నంలోనే మంచి విజయం అందుకున్నారు. ఆ తర్వాత 'సినిమా చూపిస్త మావ', 'ఎక్కడికి పోతావు చిన్నవాడా', 'రాజుగారి గది 3' వంటి సినిమాలతో తన కంటూ ఓ గుర్తింపు తెచ్చు కున్నారు. టీవీ సీరియల్స్ నుంచి సినిమాల వరకు తన ప్రయాణాన్ని విజయవంతంగా కొనసాగించారు.

వ్యక్తిగత జీవితానికి వస్తే, గతేడాది సెప్టెంబర్ 30న తన ప్రియుడు మిలింద్ చద్వానీని అవికా వివాహం చేసుకున్నారు. అప్పటి నుంచి తన వ్యక్తిగత జీవితం కూడా తరచూ వార్తల్లో నిలుస్తోంది. ఇప్పుడు "కొత్త ప్రారంభం" అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలతో మరోసారి ఆసక్తి పెరిగింది. అవికా చెప్పిన ఆ శుభవార్త ఏంటన్నది తెలుసుకోవాలంటే మరి కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

# కేసు కొట్టివేత



డ్రగ్స్ కేసులో సినీ నటుడు నవదీప్ కు తెలంగాణ హైకోర్టు లో భారీ ఊరట లభించింది. అతనిపై నమోదైన డ్రగ్స్ కేసును కోర్టు కొట్టివేస్తూ కీలక తీర్పు వెల్లడించింది. గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో నవదీప్ వద్ద ఎలాంటి డ్రగ్స్ స్వాధీనం కాలేదన్న వాదనతో కోర్టు ఏకీభవించింది. నవదీప్ తరఫున న్యాయవాది వెంకట సిద్ధార్థ్ వినిపించిన వాదనలను పరిశీలించిన న్యాయస్థానం, కేవలం ఎఫ్ఐఆర్‌లో పేరు చేర్చడమే తప్ప స్పాట్‌లో గానీ, ఇతర ఆధారాల్లో గానీ డ్రగ్స్‌కు సంబంధించిన రుజువులు లేవని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో కేసును కొట్టివేస్తున్నట్లు తెలంగాణ హైకోర్టు ప్రకటించింది.

ఈ కేసు వెలుగులోకి వచ్చినప్పుడు నవదీప్ పేరు మీడియాలో పెద్ద ఎత్తున చర్చకు వచ్చింది. హైదరాబాద్‌లో డ్రగ్స్ వినియోగం, సరఫరాకు సంబంధించిన విచారణలో భాగంగా గుడిమల్కాపూర్‌లో జరిగిన ఒక ఆపరేషన్ సమయంలో కొందరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఈ క్రమంలో ఎఫ్ఐఆర్‌లో నవదీప్ పేరు చేర్చడంతో, అతను డ్రగ్స్ తీసుకుంటున్నాడన్న ఆరోపణలు, పరారీలో ఉన్నాడన్న కథనాలు సోషల్ మీడియా, టీవీ ఛానళ్లలో విస్తృతంగా ప్రచారం అయ్యాయి. దీంతో నవదీప్ పరువు ప్రతిష్టలకు భంగం వాటిల్లిందని ఆయన సన్నిహితులు అప్పట్లో ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ వార్తలపై స్పందించిన నవదీప్, డ్రగ్స్ కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టంచేశారు. తనను అనవసరంగా ఈ కేసులో ఇరికించారని, తాను ఎప్పుడూ డ్రగ్స్ వినియోగించలేదని వెల్లడించారు. పోలీసులు తనను అరెస్ట్ చేసే అవకాశం ఉందన్న భయంతో, ముందస్తు రక్షణ కోరుతూ ఆయన హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన కోర్టు, నవదీప్‌ను అరెస్ట్ చేయవద్దని తొలుత మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

# భారీగా ట్రోలింగ్



రెబల్ స్టార్ ప్రభాస్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన తాజా చిత్రం ది రాజా సాబ్ఞ భారీ అంచనాల మధ్య థియేటర్లలోకి అడుగుపెట్టింది. మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా గురువార రాత్రి ప్రీమియర్స్ షోలతో విడుదలై మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. ట్రైలర్, పాటలు, ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై భారీ హైప్ క్రియేట్ చేసినప్పటికీ, సినిమా అవుట్‌పుట్ ఆశించిన స్థాయిలో లేదన్న అభిప్రాయం ప్రేక్షకుల్లో వ్యక్తమవుతోంది. ముఖ్యంగా కథ మొదలైన కొద్ది నిమిషాల్లోనే ఇంట్రెస్ట్ తగ్గిందని, కామెడీ సన్నివేశాలు ఫోర్స్‌గా అనిపించాయని, ఓల్డ్ స్కూల్ ట్రీట్మెంట్ బోర్ కొట్టించిందని రివ్యూలు చెబుతున్నాయి. ఫస్ట్ హాఫ్‌లో ప్రభాస్ నటన తప్ప ఆకట్టుకునే అంశాలు లేవని, కొన్ని వీఎఫ్ఎక్స్ షాట్లు నిరాశపరిచాయని టాక్ వినిపిస్తోంది. సెకండాఫ్‌లో చివరి 30 నిమిషాలు బాగున్నప్పటికీ, అప్పటికే ప్రేక్షకులు డిసప్పాయింట్ కావడంతో క్లైమాక్స్ ఆశించిన ప్రభావాన్ని చూపలేకపోయిందన్న విమర్శలు వస్తున్నాయి.' ది రాజా సాబ్ అబశ్రీశ్రీ'పై మిక్స్‌డ్ టాక్ వచ్చిన నేపథ్యంలో ఈ సినిమా రిలీజ్‌కు ముందే దర్శకుడు మారుతి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు మరింత చర్చకు దారితీశాయి. 'ది రాజా సాబ్ఞ ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో సినిమా ఫలితంపై తనకు పూర్తి నమ్మకం ఉందని చెబుతూ, అభిమానులు నిరాశ చెందితే నేరుగా తన ఇంటికే రావచ్చని సవాల్ విసిరారు. ఇందుకు సంబంధించిన అడ్రస్‌ను కూడా మైక్‌లోనే ప్రకటించడం అప్పట్లో అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. హైదరాబాద్ కొండాపూర్‌లోని కొల్లా లగ్జూరియా విల్లా నంబర్ 17 తన నివాసమని చెబుతూ సినిమా అవుట్‌పుట్‌పై తనకున్న ధైర్యాన్ని మారుతి ప్రదర్శించారు. ఈ వ్యాఖ్యలు అప్పట్లో సోషల్ మీడియాలో వైరల్‌గా మారి, దర్శకుడి కాన్ఫిడెన్స్‌కు ఉదాహరణగా అభిమానులు చర్చించుకున్నారు. అయితే సినిమా రిలీజ్ అయిన తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయింది. మిక్స్‌డ్ నుంచి నెగిటివ్ టాక్ రావడంతో మారుతిపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ మొదలైంది.

# మహిళలకు మెసేజ్



బాలీవుడ్ బ్యూటీ బిపాషా బసు నిన్న తన 47వ పుట్టినరోజును జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలకు ఆమె ఒక విలువైన మెసేజ్ ఇచ్చారు. ఫిట్‌నెస్ అంటే కేవలం డైటింగ్ చేసి సన్నగా అయిపోవడం కాదని, శరీరం లోపలి నుంచి ఎంత బలంగా ఉందనేదే నిజమైన ఫిట్‌నెస్ అని ఆమె స్పష్టం చేశారు.

మన దేశంలో జిమ్ కల్చర్ పెద్దగా లేని రోజుల్లోనే బిపాషా ఫంక్ష నల్ ఫిట్‌నెస్ గురించి అందరికీ తెలిసేలా చేశారు. ముఖ్యంగా బరువులు ఎత్తడం (వెయిట్ ట్రెయినింగ్) కేవలం మగ వారికి మాత్రమే కాదు, మహిళలకు కూడా చాలా అవసరమని ఆమె గట్టిగా చెబుతు న్నారు. చాలా మంది మహిళలు వెయిట్ ట్రెయినింగ్ చేస్తే మగవారిలా కండలు వచ్చేస్తాయని భయపడతారు. కానీ అది పూర్తి అపోహ అని నిపుణులు చెబుతున్నారు. ఆడవారిలో కండరాలు పెరగడానికి కారణ మయ్యే హార్మోన్లు తక్కువగా ఉంటాయి కాబట్టి, బరువులు ఎత్తడం వల్ల శరీరం లావుగా మారదు. బదులుగా అనవసరమైన కొవ్వు కరిగి బాడీ మంచి షేప్‌లోకి వస్తుంది. వయసు పెరిగే కొద్దీ వచ్చే ఎముకల బలహీనత, వెన్నునొప్పి, ఇంకా ఇతర సమస్యల నుంచి బయటపడాలంటే మహిళలకు వెయిట్ ట్రెయినింగ్ చాలా ముఖ్యం.